గ్రూప్ - 2 కరెంట్ అఫైర్స్ స్పెషల్

జూన్ 2011 - జూన్ 2012

అంతర్జాతీయం

- బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో ఓ ప్రధాన రహదారికి భారత దివంగత ప్రధాని ఇందిరా గాంధీ పేరు పెట్టాలని బంగ్లాదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.
- ఎన్నికల నిర్వహణలో సహకారానికి సంబంధించి భారత్–నేపాల్‌ల మధ్య జూన్ 7న ఒప్పందం కుదిరింది.
- జర్మనీ, యూరప్‌లో 18 మంది మరణానికి కారణమైన హిమోలిటిక్ యురిమెక్ సిండ్రోమ్ వ్యాధి కారక ఈ–కొలీ(ఎశ్చరీషియో కొలీ 2014) బ్యాక్టీరియా జన్యువులను చైనా, జర్మనీ శాస్త్రవేత్తలు కనుగొన్నారు.
- ప్రపంచంలో అత్యంత పొడవైన సముద్ర వంతెన చైనాలో జూన్ 30న ప్రారంభమైంది.
- ప్రపంచపటంపై కొత్త దేశం అవతరించింది. ఆఫ్రికా ఖండ దేశం సూడాన్ నుంచి విడిపోయి జూబా రాజధానిగా దక్షిణ సూడాన్(రిపబ్లిక్ ఆఫ్ సౌత్ సూడాన్) ఏర్పడింది. జూలై 9న ఘనంగా నిర్వహించిన ఆ దేశ అవతరణ దినోత్సవానికి భారత్ తరపున ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారీ హాజరయ్యారు. ప్రపంచంలో 193వ దేశంగా, ఆఫ్రికా ఖండంలో 54వ దేశంగా దక్షిణ సూడాన్ ఉనికిలోకి వచ్చింది. సూడాన్‌లోని ఉత్తర, దక్షిణ ప్రాంతాల మధ్య దశాబ్దాల పాటు అంతర్యుద్ధం కొనసాగింది.
- బ్రిటన్‌లో 168 ఏళ్ల చరిత్ర కలిగిన పత్రిక 'న్యూస్ ఆఫ్ ది వరల్డ్' ప్రస్థానం ముగిసింది. చివరి సంచికను జూలై 10న విడుదల చేసింది. 1843, అక్టోబర్ 1న మొదలైన పత్రిక ప్రచురణ 2011, జూలై 10తో ముగిసింది.
- జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవం జరుపుకున్నారు. 1804లో ప్రపంచ జనాభా ఒక బిలియన్ మాత్రమే. 1987, జూలై 11 నాటికి ప్రపంచ జనాభా 5 బిలియన్లకు చేరుకోవడంతో మొదటి ప్రపంచ జనాభా దినోత్సవం పాటించారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా చైనాలోని తియన్‌జిన్‌లో భారత్, చైనాలు కలిసి జనాభా దినోత్సవాన్ని నిర్వహించాయి.
- భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీకి బంగ్లాదేశ్ ప్రభుత్వం ఆ దేశ అత్యున్నత పురస్కారం 'బంగ్లాదేశ్ స్వాధీనతా సన్మానోనా' ప్రకటించింది.
- పాకిస్థాన్ తొలి మహిళా విదేశాంగ మంత్రిగా హీనా రబ్బానీ ఖర్ జూలై 19న ప్రమాణ స్వీకారం చేశారు.
- ఐక్యరాజ్యసమితి వాణిజ్య, అభివృద్ధి సదస్సు(అంక్టాడ్) జూలై 26న ప్రపంచ పెట్టుబడుల నివేదిక –2011ను విడుదల చేసింది. దీని ప్రకారం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల(ఎఫ్‌డీఐ)ను ఆకర్షించడంలో

గతేడాది భారత్ 14వ స్థానం(2009లో 8వ స్థానం)లో ఉంది.

- పుణేకు చెందిన సుచేతా కడేత్కర్ ఆసియాలోని అతి పెద్ద ఎడారి 'గోబీ ఎడారిని' దాటి ఆ ఘనత సాధించిన తొలి భారత మహిళగా రికార్డు సృష్టించారు.
- అంతర్జాతీయ రేటింగ్ సంస్థ స్టాండర్డ్ అండ్ పూర్స్(ఎస్‌పీ) అమెరికా క్రెడిట్ రేటింగ్‌ను అత్యున్నత స్థాయి ఏఏఏ నుంచి ఏఏ+కు కుదించింది. ఈ స్థాయిలో గ్రేడింగ్ కోల్పోవడం అమెరికా చరిత్రలో ఇదే ప్రథమం.
- భద్రతా మండలి అధ్యక్ష బాధ్యతలను భారత్ 19 ఏళ్ల తర్వాత చేపట్టింది. ఆగస్టు 1 నుంచి నెల రోజుల పాటు ఈ పదవిలో కొనసాగింది. చివరిసారిగా 1992లో ఈ బాధ్యతలను నిర్వహించింది.
- ప్రవాస టిబెట్ నూతన ప్రధానమంత్రిగా లోబ్యాంగ్ సాంగే ఆగస్టు 8న ధర్మశాలలో ప్రమాణం చేశారు.
- అమెరికాలో ఉత్తర కరోలినా, న్యూజెర్సీ తదితర ప్రాంతాల్లో ఆగస్టు 26, 27 తేదీల్లో హరికేన్ 'ఐరీన్' తీవ్ర నష్టం కలిగించింది.
- బ్రెజిల్‌లోని అమెజాన్ నదికి 13,100 అడుగుల కింద మరో నదిని(అంతర్వాహినిని) శాస్త్రవేత్తలు కనుగొన్నారు. నాలుగు దశాబ్దాలుగా అమెజాన్‌పై పరిశోధనలు చేస్తున్న శాస్త్రవేత్తల బృందానికి నేతృత్వం వహిస్తున్న భారతీయ సంతతికి చెందిన డాక్టర్ వాలియా హమ్జా పేరు మీదుగా ఈ నదికి 'హమ్జా' అనే పేరు పెట్టారు. బ్రెజిల్‌లో 1970లో తవ్విన చమురు బావుల్లో ఉష్ణోగ్రతలు అధ్యయనం చేస్తుండగా 'హమ్జా'ను గుర్తించారు.
- భారతీయ అధ్యయనాల పీఠాన్ని ఎడిన్‌బర్గ్ (ఇంగ్లండ్) లో ఏర్పాటు చేసేందుకు ఒప్పందం కుదిరింది.
- సౌదీ అరేబియాలో మహిళలకు ఓటు హక్కు కల్పిస్తున్నట్లు ఆ దేశ రాజు అబ్దుల్లా సెప్టెంబర్ 25న ప్రకటించారు.
- భారత్‌తోపాటు మరో 23 ఇండియన్ ఓషన్ రిమ్ దేశాలు అక్టోబర్ 12న 12 గంటలపాటు మాక్ సునామీ డ్రిల్ నిర్వహించాయి. దీనికి 'ఎక్సర్‌సైజ్ ఐ ఒ వేవ్ 11'గా పేరు పెట్టారు.
- ప్రపంచ జనాభా సంఖ్యను ఏడు వందల కోట్లకు తీసుకెళ్లిన ఘనత ఉత్తరప్రదేశ్‌లోని ఓ చిన్నారికి దక్కింది. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో శివార్లలోని మాల్ బ్లాక్‌లోని కమ్యూనిటీ సెంటర్‌లో అక్టోబర్ 31న జన్మించిన నర్గిస్ అనే చిన్నారే ప్రపంచంలో 700 కోట్ల శిశువుగా గుర్తింపు పొందింది. మరోవైపు అక్టోబర్ 31 అర్ధరాత్రికి ముందు ఫిలిప్పైన్స్‌లో జన్మించిన 'డానికా మే కమాచో'కు కూడా 700 కోట్ల శిశువుగా గుర్తింపు లభించింది. భారత్‌లో ఆడ శిశువుల భ్రూణ హత్యలు, ఆడ పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను అందరి దృష్టికి తీసుకురావాలనే ఉద్దేశంతోనే 700 కోట్ల శిశువుగా నర్గిస్‌ను ఎంపిక చేశారు. 1999 అక్టోబర్ 12న బోస్నియాలో జన్మించిన అద్నాన్ మెలిక్‌ను 600 కోట్ల శిశువుగా ఐరాస గుర్తించింది.
- లిబియా నియంత మహమ్మద్ గడాఫీ(69) అక్టోబర్ 20న తన సొంత పట్టణం సిర్త్‌లో

తిరుగుబాటుదారుల చేతిలో హతమయ్యాడు.

- అమెరికాలోని లూసియానా గవర్నర్‌గా భారతీయ అమెరికన్ బాబీ జిందాల్ రెండోసారి ఎన్నిక య్యారు.
- ఐరాస అభివృద్ధి కార్యక్రమం రూపొందించిన మానవాభివృద్ధి సూచీ(హెచ్‌డీఐ)లో భారత్ 134వ స్థానంలో నిలిచింది. మొత్తం 187 దేశాలకు ర్యాంకులు కేటాయించగా.. నార్వే(హెచ్‌డీఐ విలువ-0.943)కు మొదటి స్థానం దక్కింది. రెండు, మూడు స్థానాల్లో ఆస్ట్రేలియా, నెదర్లాండ్స్ నిలిచాయి. గతేడాది నివేదికలో భారత్ 119వ స్థానంలో(169 దేశాల్లో) నిలిచింది.
- ప్రధాని మన్మోహన్ సింగ్ మాల్దీవుల పార్లమెంట్-పీపుల్స్ మజ్లిస్‌ను ఉద్దేశించి ప్రసంగించారు. మాల్దీవుల పార్లమెంట్ చరిత్రలో ఒక విదేశీ అధినేత ప్రసంగించటం ఇదే తొలిసారి.
- అంతర్జాతీయ న్యాయ కమిషన్ సభ్యుడిగా భారత్‌కు చెందిన నరేంద్ర సింగ్‌ను మరోసారి ఐరాస జనరల్ అసెంబ్లీ ఎన్నుకొంది.
- ఐక్యరాజ్యసమితి జాతి వివక్ష నిర్మూలన కమిటీ(సీఈఆర్‌డీ)కి భారత్ తిరిగి ఎన్నికైంది.
- వాతావరణ మార్పునకు సంబంధించిన క్యోటో ప్రోటోకాల్ నుంచి వైదొలగుతున్నట్లు కెనడా డిసెంబర్ 13న ప్రకటించింది. క్యోటో ప్రోటోకాల్ నుంచి తప్పుకుంటున్న మొదటి దేశం కెనడా.
- ఉత్తర కొరియా దేశాధినేత (సుప్రీంలీడర్)గా దివంగత అధినేత కిమ్ జోంగ్ ఇల్ తనయుడు కిమ్ జోంగ్ ఉన్ డిసెంబర్29న నియమితులయ్యారు.
- ఉపరితలం నుంచి ఉపరితలానికి ప్రయోగించే క్రూయిజ్ క్షిపణి 'ఘదర్'ను ఇరాన్ జనవరి 2న జయవంతంగా పరీక్షించింది.
- ఆసియాలో ఉత్తమ ఉన్నతాధికార యంత్రాంగంగా.. సింగపూర్ ఉన్నతాధికార యంత్రాంగం గుర్తింపు పొందింది.
- ప్రపంచంలో 'బెస్ట్ కంపెనీ టు వర్క్'గా ఇంటర్నెట్‌లో ఆధిపత్యం గల 'గూగుల్' నిలిచింది. ఫార్చున్ పత్రిక ప్రచురించిన '100 బెస్ట్ కంపెనీస్ టు వర్క్ ఫర్ 2012' జాబితాలో గూగుల్‌కు మొదటి స్థానం దక్కింది.
- ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ గోండ్వానా రీసెర్చ్‌అధ్యక్షుడిగా డాక్టర్ టీఆర్‌కె చెట్టి ఎన్నికయ్యారు.
- యూరోపియన్ యూనియన్(ఈయూ)లో క్రొయేషి యా చేరేందుకు ఆ దేశ ఓటర్లు మద్దతు తెలిపారు. దీంతో యూరోపియన్ యూనియన్‌లో 28వ సభ్య దేశంగా క్రొయేషియా చేరనుంది. 1991లో యుగోస్లేవియా నుంచి విడిపో యేందుకు క్రొయేషియాలో తొలిసారిగా రెఫరెండమ్ నిర్వహించారు.
- అమెరికాలోని షికాగో వర్సిటీలో స్వామి వివేకానంద భారత అధ్యయనాల పీఠం ఏర్పాటుకు భారత్ రూ.7.5 కోట్ల గ్రాంటు ఇవ్వనుంది. ఈ సంస్థలో 1893లో ప్రపంచ మతాల సదస్సులో వివేకానంద హిందుత్వంపై చారిత్రక ఉపన్యాసం ఇచ్చారు.

- అమెరికాలో ఎన్నో సంచలన తీర్పులకు కారణమైన భారత సంతతికి చెందిన ప్రముఖ న్యాయవాది ప్రీత్ భరారా ప్రతిష్టాత్మక 'టైమ్' మ్యాగజీన్ ముఖచిత్రంపై చోటు సంపాదించుకున్నారు.
- ప్రపంచంలో అత్యంత సంపన్న దేశంగా ఖతార్‌ను ఫోర్బ్స్ పత్రిక పేర్కొంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి 2010 లెక్కల ప్రకారం 182 దేశాల జాబితాను ఫోర్బ్స్ ప్రకటించింది. 88 వేల అమెరికన్ డాలర్ల (₹ 43,06,733) తలసరి ఆదాయంతో ఖతార్ సంపన్న దేశంగా మొదటి స్థానంలో ఉండగా, లక్సెంబర్గ్ (81 వేల డాలర్లు) రెండో స్థానం, సింగపూర్ (47,500 డాలర్లతో) మూడో స్థానంలో ఉన్నాయి. బురుండి (₹19,600), లైబీరియా (₹18,914), కాంగో (₹15,288) లతో చివరి స్థానాల్లో ఉన్నాయి.
- నేపాల్‌కు చెందిన చంద్ర బహదూర్ డాంగి (72) ప్రపంచంలో అతి పొట్టి వ్యక్తిగా గిన్నిస్ రికార్డుకెక్కాడు. ఆయన ఎత్తు 54.6 సెం.మీ.
- రష్యా అధ్యక్షుడిగా వ్లాదిమిర్ పుతిన్ మూడోసారి ఎన్నికయ్యారు. గత నాలుగేళ్లుగా ప్రధానమంత్రిగా ఉన్న పుతిన్ 2000–2008 మధ్య కాలంలో అధ్యక్షుడిగా కొనసాగారు.
- ఆర్కిటెక్చర్‌లో నోబెల్‌గా పిలిచే 'ప్రిట్జ్‌కర్ ప్రైజ్' ఈ ఏడాది చైనాకు చెందిన వాంగ్ షూ (48)కు లభించింది.
- జర్మనీ అధ్యక్షుడిగా జోచిమ్ గాక్ ఎన్నికయ్యారు.
- దక్షిణాసియా ప్రాంతీయ సహకార సమాఖ్య (సార్క్) కొత్త సెక్రటరీ జనరల్‌గా అహమ్మద్ సలీం మార్చి 13న బాధ్యతలు స్వీకరించారు.
- ప్రపంచంలో ఆయుధాల దిగుమతిలో భారత్ అగ్రస్థానంలో నిలిచింది. ప్రపంచంలో జరిగే మొత్తం ఆయుధాల అమ్మకాల్లో భారత్ కొనుగోలు చేసే వాటా 10 శాతంగా ఉంది. గడిచిన ఐదేళ్లలో భారత్ ఆయుధ దిగుమతులు 38 శాతం పెరిగాయి. ఈ వివరాలను స్టాక్ హోం ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్(ఎస్ఐపీఆర్ఐ) తాజా నివేదిక వెల్లడించింది.
- హంగేరీ గణిత శాస్త్రవేత్త ఎండ్రే సెమరేడీ 2012 సంవత్సరానికి అబెల్ ప్రైజ్‌కు ఎంపికైయ్యారు.
- హాంకాంగ్ నగర చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా లీంగ్‌చున్ యింగ్ ఎన్నికయ్యారు.హాంకాంగ్ నగరం 1997లో చైనా పరిపాలన కిందకి వచ్చింది.
- టిబెట్ మత గురువు దలైలామా టెంపుల్టన్ ప్రైజ్–2012 కు ఎంపికయ్యారు.
- ఇరాక్ రాజధాని బాగ్దాద్‌లో మార్చి 29న అరబ్ లీగ్ దేశాల సదస్సు జరిగింది.
- భూగోళం పరిరక్షణకు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది మార్చి 31న రాత్రి 8.30 నుంచి 9.30 వరకు గంటపాటు విద్యుత్ దీపాలను ఆర్పేసి 'ఎర్త్ అవర్' పాటించారు. వాతావరణ మార్పులపై ప్రజల్లో చైతన్యం కల్గించేందుకు వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ అనే సంస్థ సిడ్నీలో 2007లో ఎర్త్ అవర్‌ను తొలి సారిగా నిర్వహించింది. అప్పటి నుంచి ఏటా మార్చి చివరి శనివారం ఈ కార్యక్రమాన్ని పాటిస్తున్నారు. మన దేశంలో ఎర్త్ అవర్‌ను 2009 నుంచి నిర్వహిస్తున్నారు.

- బ్రిక్స్ (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా) దేశాల నాలుగో సదస్సు మార్చి 29న న్యూఢిల్లీలో జరిగింది. తొలిసారి 2006లో న్యూయార్క్‌లో బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా విదేశాంగ మంత్రులు సమావేశమయ్యారు. దీన్ని బ్రిక్(BRIC)గా వ్యవహరించేవారు. మొదటి సదస్సు 2009లో ఎకటెరిన్ బర్గ్(రష్యా)లో జరిగింది. రెండో సదస్సుకు బ్రెసిలియా(బ్రెజిల్), మూడో సదస్సుకు సాన్యా(చైనా) వేదికలుగా నిలిచాయి. ఈ సదస్సులో దక్షిణాఫ్రికా చేరడంతో ఈ కూటమిని బ్రిక్స్ (BRICS)గా వ్యవహరిస్తున్నారు. 2013 సదస్సుకు దక్షిణాఫ్రికా ఆతిథ్యమివ్వనుంది.
- ఆగ్నేయాసియా దేశాల సమాఖ్య(ఆసియాన్) 20వ సదస్సు ఏప్రిల్ 3,4 తేదీల్లో కాంబోడియా రాజధాని పామ్‌పెన్‌లో జరిగింది. మాలి ఉత్తర ప్రాంతాన్ని తరెగ్ తిరుగుబాటుదారులు స్వతంత్ర దేశంగా ప్రకటించుకున్నారు. ఏప్రిల్ 6, 2012 నుంచి 'అజావద్' పేరిట మాలి ఉత్తర ప్రాంతం స్వతంత్ర దేశంగా ఉంటుందని మాలి నేషనల్ మూవ్‌మెంట్ ఫర్ ద లిబరేషన్ ఆఫ్ అజావద్ సంస్థ ప్రకటించింది.
- ప్రపంచ బ్యాంకు నూతన అధ్యక్షుడిగా అమెరికా నామినేట్ చేసిన వైద్య రంగ నిపుణుడు, కొరియా– అమెరికన్ జిమ్ యంగ్ కిమ్ ఎన్నికయ్యారు.
- అమెరికాలో గతేడాది (2011)లో 45 వేల మంది భారతీయులకు.. అమెరికా పౌరసత్వం లభించినట్లు ఆ దేశ అంతర్గత భద్రతా విభాగం నివేదిక పేర్కొంది. దీని ప్రకారం.. అత్యధిక సంఖ్యలో అమెరికా పౌరసత్వాలు పొందిన విదేశీయుల్లో మెక్సికో తర్వాత రెండో స్థానంలో భారతీయులు (45,985) నిలిచారు.
- భారత్ కోస్ట్ గార్డ్‌తో కలిసి శ్రీలంక, మాల్దీవులు నాలుగు రోజులపాటు జరిపిన నౌకా విన్యాసాలు మార్చి 26న ముగిసాయి. సముద్ర దొం గలను అరికట్టడానికి ఈ విన్యాసాలు మాలే తీరంలో నిర్వహించారు. ఈ 11వ విన్యాసాలకు దోస్త్ - XIగా పేరుపెట్టారు.
- అంతర్జాతీయ న్యాయస్థానం(ఐసీజే) న్యాయమూర్తిగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దల్వీర్ భండారి ఏప్రిల్ 27న ఎన్నికయ్యారు.
- జి–8 దేశాల రెండు రోజుల సదస్సు వాషింగ్టన్ సమీపంలోని క్యాంప్ డేవిడ్‌లో మే 20న ముగిసింది.
- అరుదైన కంకణాకారంలో సూర్యగ్రహణం మే 21న సంభవించింది.
- సోషలిస్ట్ నేత ఫ్రాంకోయిస్ హోలాండ్ ఫ్రాన్స్ అధ్యక్షుడిగా మే 15న ప్రమాణ స్వీకారం చేశారు.
- మయన్మార్ ప్రజాస్వామ్య ఉద్యమ నాయకురాలు, నేషనల్ లీగ్ ఫర్ డెమోక్రసీ పార్టీ నేత ఆంగ్ సాన్ సూకీ ఆ దేశ పార్లమెంట్ సభ్యురాలిగా ప్రమాణస్వీకారం చేశారు. ప్రజాస్వామ్య ఉద్యమనేత సూకీని సైనిక ప్రభుత్వం 1989లో తొలిసారిగా నిర్బంధించింది. తర్వాత 21 సంవత్సరాల్లో 15 ఏళ్లు జైలు జీవితం గడిపారు. 2010 నవంబర్‌లో విడుదలయ్యారు. 1991లో సూకీకి నోబెల్ శాంతి బహుమతి లభించింది.